# సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి

- సీమాంధ్ర పాలనలో వెనుకబాటుకు గురైన తెలంగాణ ప్రాంతం
- స్వరాష్ట్రంలో సాగు, తాగు, కరెంట్ కష్టాలు తీర్చిన ముఖ్యమంత్రి
- కేసీఆర్‌ను మరోసారి సీఎంగా ఆశీర్వదించాలి
- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి


పెద్ది సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కార్యకర్తలు

నర్సంపేట, అక్టోబర్ 13: సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతున్నదని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నర్సంపేట 24వ వార్డుకు చెందిన 12 కుటుంబాలు కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పెద్ది మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేదల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. పేదలకు ఆర్థికంగా చేయుతనిచ్చేలా పథకాలకు రూపకల్పన చేసినట్లు తెలిపారు. తెలంగాణలో అనేక సాగు, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించారని వివరించారు. కాళేశ్వరం వంటి బృహత్తర ప్రాజెక్టుతో రాష్ట్రం సస్యశ్యామలం అవుతున్నదని కొనియాడారు. సీమాంధ్ర పాలనలో తెలంగాణ ప్రాంతం ఎంతో వెనుకబాటుకు గురైందని గుర్తు చేశారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ పగ్గాలు చేపట్టిన తర్వాత సాగు, తాగునీటి కోసం మిషన్ కాకతీయ, మిషన్ భగీరథతోపాటు ఎన్నో మెగా ప్రాజెక్టులు నిర్మించారని వివరించారు. దీంతో రాష్ట్రంలో నీటి ఇబ్బందులతోపాటు కరెంట్ కష్టాలు తీరాయని పెద్ది చెప్పారు. మరోమారు సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదిస్తే రాష్ట్రం అభివృద్ధిలో మరింత ముందుకెళ్తుందన్నారు. బీఆర్‌ఎస్‌కు, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రజలు అండగా నిలుస్తున్నారని కోరారు. నర్సంపేటలో రూ. 50 కోట్ల నిధులతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసినట్లు వెల్లడించారు. సెంట్రల్ లైటింగ్, డివైడర్లు, ఆడిటోరియం, కుల సంఘాలకు కమ్యూనిటీ భవనాలు, రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు జరిగినట్లు చెప్పారు. పట్టణ అభివృద్ధిని చూసి వార్డుల్లోని ఇతర పార్టీల నేతలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఆయన తెలిపారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్, బీజేపీకి చెందిన మర్రిపెల్లి రవి, గద్ద రాజేశ్, గద్ద కిట్టు, మేరుగు అన్వేశ్, గద్ద చరణ్, గద్ద క్రాంతి, కల్లెపెల్లి మధు, గంజి రణదీప్, నీరటి భాను కుమార్, బొచ్చు రాజేశ్, దేవరకొండ ప్రవీణ్, అక్కల శివ ఉన్నారు. కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామీనాయక్, కౌన్సిలర్ దార్ల రమాదేవి, బీఆర్‌ఎస్ యూత్ విభాగం నర్సంపేట పట్టణ అధ్యక్షుడు రాయిడి దుష్యంత్‌రెడ్డి, పెరుమాండ్ల రవి, బొల్లెపెల్లి కమల్‌కుమార్ పాల్గొన్నారు.

# అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- నర్సంపేట నియోజకవర్గ సోషల్ మీడియా టీమ్స్ ఏర్పాటు

నర్సంపేట, అక్టోబర్ 13: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో సోషల్ మీడియా టీమ్స్ చురుగ్గా పని చేయాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు పట్టణంలో శుక్రవారం ఆయన సోషల్ మీడియా టీమ్స్‌ను ప్రకటించారు. నర్సంపేట నియోజకవర్గ సోషల్ మీడియా వింగ్‌ను మండలాల వారీగా ప్రత్యేకంగా నియమించినట్లు పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు వీరికి సహాయ సహకారాలు అందిస్తూ మార్గనిర్దేశం చేయాలని కోరారు. పీఏ పండుగ శ్రీనివాస్ అన్ని మండలాల సోషల్ మీడియా వారియర్స్‌కు ఇన్‌చార్జిగా వ్యవహరిస్తారని తెలిపారు. సోషల్ మీడియా సభ్యులందరూ పార్టీ నాయకులతో కలిసి అన్ని గ్రామాల్లో కమిటీలు వేయాలన్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ క్రియేట్ చేసి అందరి భాగస్వామ్యంతో ముందుకెళ్లాలన్నారు.

**సోషల్ మీడియా టీమ్స్..**

నెక్కొండ మండలం మాతంగి రాజు, ఈదునూరి రమేశ్, చెరుకు లెనిన్, ఎస్‌కే ఖలీల్, చెరుకు యాకాంత్, నానబాల శ్రీనివాస్, చెన్నారావుపేట మండలం బోడ మురళీనాయక్, సుమన్ రాథోడ్, సుంకరి సన్నీ, నవీండ్ల పవన్, సదిరం వినయ్, ఖానాపురం మండలం దాసరి రమేశ్, అబీద్ హుస్సేన్, ఊడుగుల రాజు, బైరి యాకయ్య, పోతరాజు కరుణాకర్, నర్సంపేట రూరల్ మండలం బగ్గి రాజు, కాలే రాజు, ములుకల శ్రీకాంత్, రేకుల భరత్, బుస రాజు, ఆముదల రమేశ్, నర్సంపేట టౌన్ దేవోజు హేమంత్, నల్ల రవీందర్, ఎండీ ఇర్ఫాన్, అనంత్‌రెడ్డి, బొల్లెపెల్లి కమల్, మడత రాజు, మేడిద శ్రీను, మడికొండ నరేందర్, పల్నాటి సందీప్, దుగ్గొండి మండలం బలబద్ర ఉదయ్‌కుమార్, మామిడాల రఘువరన్, ఆమంచ లక్ష్మణ్, బొడిగె బాలకృష్ణ, ఎండీ చాంద్‌పాషా, పర్లపెల్లి ప్రతాప్, నేరేడు రాజేందర్, నల్లబెల్లి ఎం వినయ్, గుమ్మడి వేణు, గండు శ్రీధర్, గోనె అనిల్, పెరుగు కృష్ణమూర్తి, తాళ్లపల్లి అనిల్‌ని నియమించారు.

## పోలింగ్ బూత్‌లో సౌకర్యాలు

నర్సంపేటరూరల్, అక్టోబర్ 13: గురిజాల జడ్పీహెచ్‌ఎస్‌లో ఏర్పాటు చేస్తున్న పోలింగ్ బూత్‌లో కార్యదర్శి రాజమౌళి ఆధ్వర్యంలో సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం ప్రత్యేక ర్యాంపులు కట్టించారు. అదేవిధంగా కిటికీలు, తలుపులను సరిచేశారు. విద్యుత్ సౌకర్యం కల్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి రాజమౌళి, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

## 'ఎన్నికల నిబంధనలు పాటించాలి'

దుగ్గొండి, అక్టోబర్ 13: ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని, అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జక్కుల పరమేశ్వర్ హెచ్చరించారు. శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని బెల్టుషాపుల నిర్వాహకులకు పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. రాత్రి వేళల్లో మద్యం అమ్మకాలు నిలిపివేయాలని ఎస్సై సూచించారు. అనంతరం బెల్టుషాపుల నిర్వాహకులను తహసీల్దార్ రవిచంద్రారెడ్డి ఎదుట బైండోవర్ చేశారు.

## ఉత్తమ సేవల ద్వారానే గుర్తింపు

దుగ్గొండి, అక్టోబర్ 13: విధినిర్వహణలో ఉత్తమ సేవలు అందించే ఉద్యోగులనే ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని విద్యుత్ శాఖ నర్సంపేట డీఈ సదానందం అన్నారు. విద్యుత్ శాఖలో 30 ఏళ్లపాటు లైన్‌మెన్లుగా ఉత్తమ సేవలందిస్తున్న ఎండీ అజీమ్ పాషా, గూడ శ్రీనివాస్‌ను తొగర్రాయిలోని రేఖంపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో శుక్రవారం విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు ఘనంగా సన్మానించారు. ఉద్యోగరీత్యా ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో ఏడీఈ లక్ష్మణ్, తొగర్రాయి ఏఈ సురేశ్, ఏఏవో పాల్గొన్నారు.


పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎంపీడీవో

## పోలింగ్ బూత్‌ల పరిశీలన

చెన్నారావుపేట, అక్టోబర్ 12: మండలకేంద్రంతోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను తహసీల్దార్ ఫణికుమార్, ఎంపీడీవో భారతి, ఎంపీవో శ్రీధర్‌రాజు శుక్రవారం పరిశీలించారు. పోలింగ్ బూత్‌ల్లో విద్యుత్ సరఫరా, నీటి వసతి, వెలుతురును పరిశీలించారు. పాఠశాలల ఆవరణల్లో గడ్డిని తొలగించాలని, పోలింగ్‌కేంద్రంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ స్వామి, చెన్నారావుపేట కార్యదర్శి రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యా సంస్థల్లో బతుకమ్మ వేడుకలు


నర్సంపేట: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు, అధ్యాపకులు

నర్సంపేట/దుగ్గొండి/నర్సంపేటరూరల్, అక్టోబర్ 13: నర్సంపేట నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో శుక్రవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నర్సంపేటలోని మదర్స్ ల్యాండ్, మాంటిస్సోరి పాఠశాలలతోపాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విద్యార్థినులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఆడిపాడారు. విస్‌డమ్ పాఠశాలలో జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న మహిళా ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులతో కలిసి బతుకమ్మ ఆడారు. అలాగే, దుగ్గొండి మండలకేంద్రంలోని ఆదర్శ ఉన్నత పాఠశాల, తొగర్రాయి, చలపర్తి, మహ్మదాపురం, తిమ్మంపేటలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు బతుకమ్మలతో సందడి చేశారు. జయముఖి ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.జానకి, నిర్వాహకుడు శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.


విస్‌డమ్ స్కూల్‌లో బతుకమ్మ ఆడుతున్న స్వప్న

# 'రేవూరి ఒంటెత్తు పోకడపై అవమానాలు'

నర్సంపేట, అక్టోబర్ 13: బీజేపీ నాయకుడు రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఒంటెత్తు పోకడలపై కార్యకర్తలకు అవమానాలు ఎదురవుతున్నాయని ఆ పార్టీ సీనియర్ నాయకుడు కుంభం కోమల్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. నర్సంపేట నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఇతర పార్టీల్లో చేరుతుంటే ఇక్కడ ఉన్న నాయకులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. నాయకులు బీజేపీలోకి వచ్చింది పార్టీని అభివృద్ధి చేయడానికా.. లేదా నాశనం చేయడానికా అని ధ్వజమెత్తారు. కొన్నేళ్ల నుంచి నియోజకవర్గంలో జెండా మోస్తున్న కార్యకర్తలు ఎక్కడ ఉన్నారన్నారు. వారు రేవూరితో కలిసి ఎందుకు పనిచేయలేకపోతున్నారని ప్రశ్నించారు. బీజేపీ ప్రకాశ్‌రెడ్డి సొంత పార్టీ కాదని స్పష్టం చేశారు. పార్టీ సీనియర్ నాయకులను గౌరవించాలని కోరారు. నర్సంపేట నియోజకవర్గంలో రోజురోజుకూ బీజేపీని వీడుతున్న కార్యకర్తల సంఖ్య పెరిగిపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. స్వార్థం కోసం చేసుకునే చీకటి ఒప్పందాలకు కార్యకర్తలను బలి చేయొద్దని కోరారు. కాంట్రాక్టర్లు, కమిషన్ల కోసం పార్టీ శ్రేణులు ఆగం చేయొద్దని విజ్ఞప్తి చేశారు.

# మోకు దెబ్బ మండల కమిటీ ఎన్నిక


అధ్యక్షుడిని అభినందిస్తున్న బాధ్యులు

నర్సంపేటరూరల్, అక్టోబర్ 13: మండలకేంద్రంలో శుక్రవారం మోకు దెబ్బ మండల కమిటీని డివిజన్ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షుడిగా గంధసిరి సాంబరాజుగౌడ్, అధ్యక్షుడిగా జనగాం మల్లికార్జున్, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా కైరి భిక్షపతిగౌడ్, కట్ల సుధాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శులుగా రాక రాజలింగంగౌడ్, పోశాల రాంబాబుగౌడ్, ఉపాధ్యక్షులుగా గొడిశాల అశోక్‌గౌడ్, బత్తిని అశోక్‌గౌడ్, వేముల విజయ్‌గౌడ్, దూపటి కుమార్‌గౌడ్, కార్యదర్శులుగా ఆరెల్లి రాజేందర్‌గౌడ్, మర్ధ రమేశ్, దూపటి మధుసూదన్‌గౌడ్, ప్రచార కార్యదర్శులుగా గట్టిపర్తి శివశంకర్‌గౌడ్, బెల్లంపల్లి రమేశ్‌గౌడ్, దూపటి ప్రభాకర్‌గౌడ్, అధికార ప్రతినిధిగా దూపటి మనోహర్‌గౌడ్, సోషల్ మీడియా ప్రతినిధిగా మర్ధ సంతోశ్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## పశుసంపదను కాపాడుకోవాలి

దుగ్గొండి, అక్టోబర్ 13: పశువులకు వచ్చే వ్యాధులపై రైతులు అప్రమత్తంగా ఉంటూ పశుసంపదను కాపాడుకోవాలని రేఖంపల్లి ఎంపీటీసీ రంపీస సోనీరతన్ అన్నారు. లక్ష్మీపురంలో పశుసంవర్ధక శాఖ, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత పశు గర్భకోశ వ్యాధుల వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు 74 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే, పశువులకు నట్టల నివారణ మందులు అందించి, 4 పశువులకు కృత్రియ గర్భధారణ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు రామ్మోహన్, బాలాజీ, శారద, కార్తీక్, ఇరుకు దేవేందర్‌రావు, గోపాలమిత్రలు జహంగీర్, కుమారస్వామి, అక్బర్, ప్రసాద్, కుమారస్వామి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పెద్ది పరామర్శ

దుగ్గొండి, అక్టోబర్ 13: మదిరకు చెందిన జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న మేనత్త కూనమల్ల నర్సమ్మ శుక్రవారం మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా నర్సమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, క్లస్టర్ ఇన్‌చార్జి కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, రాజ్యాతండా సర్పంచ్ బానోత్ రవీందర్ నాయక్, యాపలబండ సర్పంచ్ ఏడెల్లి రజితా ఉమేశ్‌రెడ్డి, ఎంపీటీసీ పిండి కుమారస్వామి, భూంపెల్లి రజినీకర్‌రెడ్డి, జీ మల్లారెడ్డి ఉన్నారు.


ఖానాపురంలో మాట్లాడుతున్న ఏపీడీ సాయిచరణ్

## ఉపాధి పనులను రెట్టింపు స్థాయిలో గుర్తించాలి

ఖానాపురం, అక్టోబర్ 13: వచ్చే వేసవిలో గ్రామాల్లో చేపట్టనున్న ఉపాధి పనులను రెట్టింపు స్థాయిలో గుర్తించాలని ఏపీడీ సాయిచరణ్ సూచించారు. మండలకేంద్రంలోని ఈజీఎస్ కార్యాలయంలో ఉపాధి పనులపై కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో శుక్రవారం ఆయన సమీక్షించారు. ఉపాధి పనుల కోసం కూలీల సంఖ్యను ఇప్పటినుంచే పెంచాలని ఏపీడీ సూచించారు. ప్రతి గ్రామంలో 2023–24కు సంబంధించి నర్సరీలను ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధి పనులను వందశాతం వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుమనావాణి, ఏపీవో సునీత, కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.